# “ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం”

అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

## సదస్సులో ప్రసంగించే విషయ నిపుణులు

| | | |
|---|---|---|
| శ్రీమతి మెహజబీన్ | - | ప్రముఖ రచయిత్రి |
| ఆచార్య ఎండ్లూరి సుధాకర్ | - | హైదరాబాదు విశ్వవిద్యాలయం |
| ఆచార్య వెలుదండ నిత్యానందరావు | - | ఉస్మానియా విశ్వవిద్యాలయం |
| ఆచార్య పిల్లలమర్రి రాములు | - | హైదరాబాదు విశ్వవిద్యాలయం |
| ఆచార్య విస్తాలి శంకరరావు | - | మద్రాసు విశ్వవిద్యాలయం |
| డా॥ యస్. రఘు | - | ఉస్మానియా విశ్వవిద్యాలయం |
| ఆచార్య రెంటాలశ్రీవెంకటేశ్వరావు | - | విశ్రాంత ఆచార్యులు |
| ఆచార్య గుమ్మా సాంబశివరావు | - | విశ్రాంత ఆచార్యులు |
| ఆచార్య కొప్పర్తి వెంకటరమణ మూర్తి | - | విశ్రాంత ఆచార్యులు |
| శ్రీ చేపూరు సుబ్బారావుసాహితీవేత్త, | - | విమర్శకులు, అనువాదకులు |

## సదస్సులో పాల్గొంటున్న విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రముఖులు

| | | |
|---|---|---|
| శ్రీ జయశేఖర్ తాళ్లూరి | - | ప్రెసిడెంట్, తానా, యు.ఎస్.ఏ. |
| డా॥ కె. గీత | - | ప్రముఖ కవయిత్రి,<br>కంప్యుటేషనల్ లింగ్విస్ట్ (ఆపిల్ - యు.ఎస్.ఏ.) |
| శ్రీ నేమాని సోమయాజులు | - | అష్టావధాని, యు.ఎస్.ఏ. |
| శ్రీ తురుమెళ్ల మాధవకుమార్ | - | ప్రముఖ కవి, రచయిత, ఇంగ్లాండ్ |
| శ్రీ శ్రీనివాస్ గూడూరు | - | వ్యవస్థాపక అధ్యక్షులు, న్యూయార్క్ తెలంగాణ<br>తెలుగు అసోసియేషన్, యు.ఎస్.ఏ. |
| శ్రీ ఆదిపూడి వెంకట రోహిత్ | - | ఐ.టి. లీడ్ డెవలపర్, యు.ఎస్.ఏ. |
| ఆచార్య జంధ్యాలజయకృష్ణబాపూజీ | - | యు.ఎస్.ఏ. |
| శ్రీమతి విజయ గొల్లపూడి | - | తెలుగు వాహిని మాసపత్రిక సంపాదకురాలు,<br>సిడ్నీ, ఆస్ట్రేలియా |

“దేశభాషలందు తెలుగు లెస్స”

# ఆహ్వానం

అంతర్జాతీయ అంతర్జాలసదస్సు

## “ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం”

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సౌజన్యం**

**2020 అక్టోబరు 24, 25, 26 తేదీలు**




నిర్వహణ

## మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్

అయితంపూడి, వయా పెనుగొండ-534 320, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్

## “ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం”

అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

# ప్రారంభ సమావేశం

**24-10-2020 తేది ఉదయం గం॥ 10-00 లకు**

| | | |
|---|---|---|
| స్వాగతం | : | శ్రీమతి డా॥ దొంతరాజు లక్ష్మీ నరసమ్మ, సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |
| అధ్యక్షులు | : | ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, వ్యవస్థాపక అధ్యక్షులు<br>మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి. |
| ముఖ్య అతిథి | : | ఆచార్య మొక్కా జగన్నాథరావు<br>వైస్ ఛాన్సలర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం<br>రాజమహేంద్రవరం |
| ఉన్ముఖోపన్యాసం | : | ఆచార్య ఖాదాటి వేంకటేశ్వర్లు<br>బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, వారణాసి |
| విశిష్ట అతిథి | : | ఆచార్య తంగిరాలవెంకటసుబ్బారావు<br>బెంగళూరు విశ్వవిద్యాలయం, బెంగళూరు |
| గౌరవ అతిథులు | : | ఆచార్య సుమతీ నరేంద్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయం<br>ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, బెంగళూరు విశ్వవిద్యాలయం<br>ఆచార్య విస్తాలి శంకరరావు, మద్రాసు విశ్వవిద్యాలయం |
| ప్రత్యేక అతిథి | : | డా॥ కె. గీత, ప్రముఖ కవయిత్రి<br>కంప్యుటేషనల్ లింగ్విస్ట్ (ఆపిల్ - యు.ఎస్.ఏ) |
| ఆత్మీయ అతిథులు | : | శ్రీ వంగలహర్షవర్ధన్, జాయింట్ కమీషనర్, వాణిజ్య పన్నులు<br>డా॥ కలిదిండి రామచంద్రరాజు, యమ్.డి., పెనుగొండ<br>డా॥ వత్సవాయి వెంకటరాజు, యమ్.డి., తణుకు<br>శ్రీ రసరాజు, ప్రముఖ కవి, తణుకు |
| తిలక్‌గారికి నివాళి | : | డా॥ దేవరకొండ సత్యనారాయణమూర్తి,<br>తిలక్‌గారి జ్యేష్ఠ కుమారుడు, ఇంగ్లాండ్<br>శ్రీ ఈవని సత్యనారాయణమూర్తి, తిలక్‌గారి మేనల్లుడు<br>సినీ సంగీత దర్శకులు, హైదరాబాదు<br>డా॥ దేవరకొండ సత్యనారాయణమూర్తి,<br>తిలక్‌గారి సోదరులకుమారుడు, ఇంజనీర్, బెంగళూరు |
| సదస్సు ఉద్దేశం | : | డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్<br>వందన సమర్పణ సదస్సు సంచాలకులు & సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |

## “ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం”

అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

# సమాపన సమావేశం

**26-10-2020 తేది సాయంత్రం గం॥ 4-00 లకు**

| | | |
|---|---|---|
| స్వాగతం | : | డా॥ తరపట్ల సత్యనారాయణ, సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |
| అధ్యక్షులు | : | ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు, వ్యవస్థాపక అధ్యక్షులు<br>మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్, అయితంపూడి. |
| ముఖ్య అతిథి | : | ఆచార్య బట్టు గంగారావు<br>రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం<br>రాజమహేంద్రవరం |
| గౌరవ అతిథులు | : | ఆచార్య పి.యల్. శ్రీనివాసరెడ్డి<br>శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం<br>ఆచార్య వెలమలసిమ్మన్న, ఆంధ్ర విశ్వకళాపరిషత్<br>ఆచార్య గజ్జా యోహాన్‌బాబు, ఆంధ్ర విశ్వకళాపరిషత్<br>ఆచార్య దార్ల వెంకటేశ్వరావు, హైదరాబాదు విశ్వవిద్యాలయం |
| ప్రత్యేక అతిథి | : | శ్రీ జయశేఖర్ తాళ్లూరి, ప్రెసిడెంట్, తానా, యు.ఎస్.ఏ. |
| ఆత్మీయ అతిథి | : | శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల, ప్రముఖ రచయిత్రి |
| తిలక్‌గారి స్మృతి | : | డా॥ దేవరకొండ సుబ్రహ్మణ్యం<br>తిలక్‌గారి కనిష్ఠ కుమారుడు, యు.ఎస్.ఏ.<br>శ్రీమతి యనమంద్ర చంద్రలేఖ<br>తిలక్‌గారి కుమార్తె, యు.ఎస్.ఏ. |
| సదస్సు నివేదిక | : | డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్<br>సదస్సు సంచాలకులు & సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |
| వందన సమర్పణ | : | డా॥ తలారి వాసు, సహాయ ఆచార్యులు<br>తెలుగు శాఖ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం |

# ADIKAVI NANNAYA UNIVERSITY

University College of Arts & Commerce

Department of Telugu

Brief Report

on

**"Adhunika Telugu Sahityam - Tilak Vaisistyam"**

(Three Day International Webinar

held on 24th to 26 October, 2020)

# “ఆధునిక తెలుగు సాహిత్యం - తిలక్ వైశిష్ట్యం”

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నివేదిక

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ రాజమహేంద్రవరం మరియు మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ అయితంపూడి వారు సంయుక్తంగా 2020 అక్టోబరు 24, 25 & 26 తేదీలలో అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు ప్రారంభ సమావేశానికి మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావుగారు ఆధ్యక్షం వహించారు. ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతివర్యులు ఆచార్య మొక్కా జగన్నాధరావుగారు హాజరయ్యారు. ఈ సదస్సుకు ఉన్ముఖోపన్యాసం బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్యులు బూదాటి వేంకటేశ్వర్లు చేశారు. విశిష్ట అతిథిగా బెంగుళూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు తంగిరాల వెంకట సుబ్బారావు, గౌరవ అతిథులుగా ఆచార్య పి. సుమతీ నరేంద్ర, (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, (బెంగళూరు విశ్వవిద్యాలయం), ఆచార్య విస్తాలి శంకరరావు, (మద్రాసు విశ్వవిద్యాలయం), ప్రత్యేక అతిథిగా ప్రముఖ కవయిత్రి డా॥ కె.గీత, (యు.ఎస్.ఏ.), ఆత్మీయ అతిథులుగా శ్రీ వంగల హర్షవర్ధన్, (జాయింట్ కమీషనర్, వాణిజ్య పన్నులు), డా॥ కలిదిండి రామచంద్రరాజు, (యమ్.డి., పెనుగొండ), డా॥ వత్సవాయి వెంకటరాజు, (యమ్.డి., తణుకు), ప్రముఖ కవి శ్రీ రసరాజు, (తణుకు) తిలక్ గారి కుటుంబ సభ్యులు జ్యేష్ట కుమారులు డా॥ దేవరకొండ సత్యనారాయణమూర్తి, (ఇంగ్లాండ్), కనిష్ట కుమారుడు డా॥ సుబ్రహ్మణ్యం (అమెరికా), కుమార్తె శ్రీమతి యనమండ్ర చంద్రలేఖ, (అమెరికా) తిలక్‌గారి సోదరుల కుమారుడు సత్యనారాయణమూర్తి, (బెంగళూరు), తిలక్‌గారి మేనల్లుడు ఈవని సత్యనారాయణమూర్తి (హైదరాబాదు) పాల్గొన్నారు. ఈ సదస్సుకు సంచాలకులుగా వ్యహరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ సదస్సు ఉద్దేశ్యాన్ని వివరించి వందన సమర్పణ చేయడంతో ప్రారంభ సమావేశం ముగిసింది.

దేవరకొండ బాలగంగాధర తిలక్ శతజయంతి సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించిన ఈ అంతర్జాతీయ అంతర్జాల సదస్సులో దూరదర్శన్ విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డా॥ రేవూరు అనంత పద్మనాభరావు, చిన్ననాట తిలక్‌గారికి బాగా సన్నిహితురాలుగా మెలిగి తన పాటలతో తిలక్‌గారిని సంతోషపెట్టిన శ్రీమతి ఇంద్రగంటి జానకీబాల, శ్రీ చేపూరు సుబ్బారావు (ప్రముఖ అనువాదకులు), ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, ఆచార్య విస్తాలి శంకరరావు, డా॥ కె. గీత (యు.యస్.ఏ), శ్రీమతి మహెజబీన్ (ప్రముఖ కవయిత్రి), ఆచార్య ఎండ్లూరి సుధాకర్ (హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం), ఆచార్య వెలుదండ నిత్యానందరావు (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ఆచార్య పిల్లలమర్రి రాములు (హైదరాబాద్

కేంద్రీయ విశ్వవిద్యాలయం), ఆచార్య శివుని రాజేశ్వరి (శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం), శ్రీ నేమాని సోమయాజులు (అమెరికా), శ్రీ ఆదిపూడి వెంకటరోహిత్ (అమెరికా), ఆచార్య పి.యల్. శ్రీనివాసరెడ్డి (శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం), ఆచార్య గుమ్మా సాంబశివరావు, శ్రీ కొప్పర్తి వెంకట రమణమూర్తి, ఆచార్య డి. విజయలక్ష్మి (హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం), ఆచార్య యమ్. రామనాథం నాయుడు (కర్ణాటక సార్వత్రిక విశ్వవిద్యాలయం), శ్రీ అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఆచార్య పొన్నపల్లి శ్రీరామారావు, ఆచార్య జంధ్యాల జయకృష్ణ బాపూజీ, శ్రీ శ్రీనివాస్ గూడూరు (అమెరికా), డా॥ రెంటాల శ్రీవేంకటేశ్వరరావు (ప్రముఖ కవి), డా॥ విజయ గొల్లపూడి (సిడ్నీ), ప్రముఖ సినీగేయ రచయిత శ్రీ భువనచంద్ర, ఆచార్య వెలమల సిమ్మన్న (ఆంధ్ర విశ్వకళా పరిషత్), ఆచార్య గజ్జా యోహాన్‌బాబు (ఆంధ్ర విశ్వకళా పరిషత్), ఆచార్య దార్ల వెంకటేశ్వరావు (హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం) వంటి ఉద్ధండులు ఈ మూడు రోజుల అంతర్జాల అంతర్జాతీయ సమావేశంలో పాల్గొని తమ ఉపన్యాస పరంపరతో విజయవంతం చేశారు. తిలక్ శతజయంతిని ప్రప్రథమంగా మేమే నిర్వహించామని సవినయంగా మనవి చేసుకుంటున్నాము. ఈ విధంగా ఉద్ధండులైన పండితుల ప్రసంగాలతోను, దిగ్గంతులైన పరిశోధకుల పత్రసమర్పణతోను మూడు రోజుల అంతర్జాల అంతర్జాతీయ సదస్సులో సమర్పించబడిన 60 పరిశోధన పత్రాలను ప్రత్యేక సంచిక రూపంలో తిలక్‌గారి అభిమానులకు అందించడం కూడా జరిగింది.

మూడు రోజులపాటు ఉదయం 10–00 గంటల నుంచి రాత్రి 8–00 గంటల వరకు నిర్విరామంగా నిర్విఘ్నంగా జరిగిన ఈ సదస్సులో తెలుగు సాహిత్యంలో తిలక్ వైశిష్ట్యాన్ని మదింపు చేయటం జరిగింది. ఆధునిక తెలుగు సాహిత్యంలో తిలక్ స్థానాన్ని అంచనా వేసి సమకాలీన, తదనంతర కవులపై ఆయన ప్రభావాన్ని అంచనా వేయడం జరిగింది.

“ఆధునిక తెలుగు సాహిత్యం – తిలక్ వైశిష్ట్యం” అంతర్జాతీయ అంతర్జాల సదస్సు 26–10–2020 తేదీ సాయంత్రం జరిగిన సమాపన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు గౌరవ అతిథులుగా ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య గజ్జా యోహాన్‌బాబు, ఆచార్య దార్ల వెంకటేశ్వరావు వంటి ఉద్ధండులు ప్రత్యేక అతిథిగా జయశేఖర్ తాళ్ళూరి (తానా, ప్రెసిడెంట్, యు.ఎస్.ఏ.) ఆత్మీయ అతిథిగా ప్రముఖ కవయిత్రి ఇంద్రగంటి జానకీబాల తదితరులు హాజరయ్యారు. ఈ సమాపన సమావేశానికి మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు ఆధ్యక్షం వహించగా సదస్సు సంచాలకులుగా వ్యహరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగుశాఖ సహాయ ఆచార్యులు డా॥ కె.వి.యన్.డి. వరప్రసాద్ సదస్సు నివేదికను సమర్పించి వందన సమర్పణ చేయడంతో సమాపన సమావేశం ముగిసింది.

# ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తిలక్: నన్నయ వీసీ

దివాన్‌చెరువు, అక్టోబరు 24: ఆధునిక తెలుగు సాహిత్యాన్ని తన రచనలతో సుసంపన్నం చేసిన అనుభూతివాదకవి తిలక్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యం-తిలక్ వైశిష్ట్యం అనే అంశంపై అంతర్జాల అంతర్జాతీయ సదస్సును శనివారం నిర్వహించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అయితంపూడిలోని మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజులపాటు ఈ సదస్సు జరుగుతుంది. దీనికి కన్వీనర్లుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, కె.వి.ఎన్.డి.వరప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా వీసీ హాజరై మాట్లాడారు. ఇది తిలక్ శతజయంతి సంవత్సరమని అన్నారు. కవులకు, కళలకు పుట్టినిల్లు అయిన గోదావరి ప్రాంతంలో జన్మించి తన సాహిత్యంతో విశ్వనరుడిగా తిలక్ ఎదిగారన్నారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య బట్టు గంగారావు, కన్వీనర్లు రామ్మోహనరావు, వరప్రసాద్, తిలక్ జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి, సినీ సంగీత దర్శకులు ఈవని సత్యనారాయణమూర్తి, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, తెలుగుశాఖ అధ్యాపకులు పాల్గొన్నారు.

# సాహితీ ప్రయోగశీలి తిలక్

## అంతర్జాతీయ సదస్సులో విసి జగన్నాథరావు

ప్రజాశక్తి–రాజమహేంద్రవరం

ఆధునిక తెలుగు సాహిత్యంలో కవిగా, రచయితగా, నాటకకర్తగా, వ్యాస రచయితగా భిన్న కోణాల్లో సాహిత్య ప్రయోగశీలిగా శతవసంతాలపాటు తిలక్ సాహిత్యం వర్ధిల్లిందని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శనివారం స్థానిక యూనివర్సిటీలో 'ఆధునిక తెలుగు సాహిత్యం- తిలక్ వైశిష్ట్యం' అంశంపై అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ ఇది తిలక్ శతజయంతి సంవత్సరమని అన్నారు. తన రచనలతో ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అనుభూతివాద కవి తిలక్ అని కొనియాడారు. కవులకు, కళలకు పుట్టినిల్లు అయిన గోదావరి ప్రాంతంలో జన్మించి తన సాహిత్యంతో విశ్వనరుడిగా తిలక్ ఎదిగారని అన్నారు. చక్కటి కథలు, పాటలు, నాటికలు, నాటకాలు, లేఖలు, లఘు సాహిత్య వ్యాసాలు రాసిన గొప్ప అభ్యుదయ భావకవి తిలక్ అని చెప్పారు. వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలో నూరు వసంతాలను తన కవిత్వంతో అజరామరం చేసుకున్న అనుభూతివాద కవిగా తిలక్ తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వతుడిగా ఉన్నారని అన్నారు. అమృతం కురిసిన రాత్రి కావ్యానికి వీరి మరణానంతరం కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించిందన్నారు. నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయపారావతాలు, నా అక్షరాలు ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు, నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు అంటూ తిలక్ సాహిత్యాన్ని ఆయన స్మరించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్తు అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు 24వ తేదీ నుంచి 26 వరకు మూడు రోజులపాటు జరుగనుంది. దీనికి కన్వీనర్లుగా ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, డాక్టర్ కెవిఎన్‌డి.వరప్రసాద్ వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో తిలక్ జ్యేష్ఠ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి (ఇంగ్లాండ్), బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు, బెంగళూరు విశ్వవిద్యాలయం ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య పి.సుమతీ నరేంద్ర, బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరి ఆశాజ్యోతి, మద్రాసు విశ్వవిద్యాలయం ఆచార్య విస్తాలి శంకరరావు, ప్రముఖ కవయిత్రి డాక్టర్ కె.గీత, వంగల హర్షవర్ధన్, డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు, డాక్టర్ వత్సవాయి వెంకటరాజు, డాక్టర్ రసరాజు, సినీ సంగీత దర్శకులు ఈవని సత్యనారాయణమూర్తి, డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి, తెలుగు శాఖ అధ్యాపకులు, దేశ, విదేశాల నుంచి తెలుగు సాహిత్య అభిమానులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్య చరిత్రలో తిలక్‌ది తిరుగులేని స్థానం

రాజానగరం: ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో తిలక్ స్థానం తిరుగులేనిదని, తన సాహిత్యం ద్వారా శ్రీశ్రీ తరువాత ప్రజలకు అత్యంత చేరువైన కవి ఆయనేనని ప్రముఖ సినీ గేయరచయిత భువనచంద్ర అన్నారు. దేవరకొండ బాల గంగాధర్‌తిలక్ శతజయంతిని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీ తెలుగు విభాగం, మహర్షి సాత్యవతేయ విజ్ఞానపరిషత్, అయితంపూడి సంయుక్త ఆధ్వర్యంలో 'ఆధునిక తెలుగు సాహిత్యం – తిలక్ వైశిష్ట్యం' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన నేషనల్ వెబినార్ సోమవారం ముగిసింది. 'అమెరికాలో డాలర్లు పండును, ఇండియాలో సంతానం పండును' అంటూ అతి సామాన్యమైన విషయాన్ని కవీత్రీకరించడం ఈ కవి ప్రత్యేకతగా పేర్కొన్నారు. మన దేశంలో పేదరికం, పెరుగుతున్న జనాభా గురించి ఆయన పడిన ఆవేదన దీనిలో కనిపిస్తుందన్నారు. 'భూమి తనచుట్టూ తాను తిరుగుతూ ధనవంతుడి చుట్టు తిరుగుతుంద'ంటూ తిలక్ చెప్పిన రెండు భావాలు అక్షర సత్యాలేనని రిజిస్ట్రార్ ఆచార్య బి. గంగారావు అన్నారు. సమకాలీన సమాజంలో మానవ విలువలు నశించి ధనానికి ప్రాధాన్యం ఏవిధంగా పెరుగుతుందనే విషయాన్ని ఈ పంక్తుల్లో విశదీకరించారన్నారు. అలాగే పోస్టు మ్యాన్ కవితలో 'తపాలా బంట్రోతు' గురించి చెప్పిన భావాలకు ప్రతి పాఠకుడు కనెక్ట్ అవుతాడన్నారు. ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, డాక్టర్ కేవీఎన్‌డీ వరప్రసాద్‌లు కన్వీనర్లుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో జయశేఖర్ తాళ్లూరి (తానా అధ్యక్షుడు, యూఎస్‌ఏ), ఆచార్య పీఎల్ శ్రీనివాసరెడ్డి (శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ), ఆచార్య వెలమల చిమ్మన్న, ఆచార్య గజ్జా మోహన్‌బాబు (ఆంధ్ర విశ్వకళాపరిషత్), ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు(హైదరాబాద్), తిలక్ కుమారుడు డాక్టర్ దేవరకొండ సత్యనారాయణమూర్తి (ఇంగ్లండ్), మేనల్లుడు ఈవని సత్యనారాయణమూర్తి (హైదరాబాద్), తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ సాహిత్యం అజరామరం: నన్నయ రిజిస్ట్రార్

దివాన్‌చెరువు, అక్టోబరు 26: ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో తిలక్ స్థానం తిరుగు లేనిదని, ఆయన సృష్టించిన సాహిత్యం అజరామరం అని ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య టట్టు గంగారావు అన్నారు. దేవరకొండ బాలగంగాధర తిలక్ శత జయంతిని పురస్కరించుకుని నన్నయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో 'ఆధునిక తెలుగు సాహిత్యం-తిలక్ వైశిష్ట్యం'పై మూడు రోజులు జరిగిన అంతర్జాతీయ అంతర్జాల సదస్సు సమాపన సమావేశం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు రచయితల్లో శ్రీశ్రీ తర్వాత ప్రజలకు బాగా దగ్గరైన కవి బాలగంగాధర తిలక్ అన్నారు. ఆయన అన్ని రకాల పాఠకులను ఆకర్షించే రచనలు చేశారని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన మహర్షి సాత్యవతేయ విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య రంకిరెడ్డి రామ్మోహనరావు, సదస్సు సంచాలకుడు కేఎస్వీడీవీ వరప్రసాద్‌లని అభినందించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర పాల్గొన్నారు.